క్లుప్తంగా

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



కొల్లాపూర్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు పరిపూర్ణంలు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వారు కొల్లాపూర్‌లో ఆ సంఘం సభ్యులతో సమావేశం అయ్యారు. త్వరలో నిర్వహించబోయే జిల్లా మహాసభల గూర్చి చర్చించారు. అదేవిధంగా ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వారు ఆర్డీఓ భన్సీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో రాంచందర్, సురేందర్, మద్దిలేటి, భాను ప్రకాష్, నాయుడు, కురుమయ్య ఉన్నారు.

## 3న సీపీఐ మండల మహాసభ

తిమ్మాజిపేట: వచ్చే నెల 3న నిర్వహించనున్న సీపీఐ మండల మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఖాజామైనోద్దీన్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు శివశంకర్ కోరారు. మండల కేంద్రం తిమ్మాజిపేటలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో శుక్రవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జంగయ్య, రాములు, రాజు, అశోక్, లాలు, వెంకటస్వామి, సత్యం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిని సందర్శించిన బీజేపీ నాయకులు



అచ్చంపేట రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని బీజేపీ పట్టణ అధ్యక్షుడు జి.శ్రీనివాసులు, నాయకులు శుక్రవారం సందర్శంగా అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో వారంలో మూడు రోజులు గర్భిణులకు ఆపరేషన్లు చేసేవారని ప్రస్తుతం వారంలో ఒక రోజు మాత్రమే ఆపరేషన్లు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రేణయ్య, మండేకారి బాలాజీ, రామచంద్రయ్య, రవీందర్, జగదీష్, వెంకటేస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన



తాడూరు: వానాకాలం పంటలు వేసే రైతులకు విత్తనాలు కొనుగోలుపై ఏఓ సందీప్‌కుమార్, ఎస్‌ఐ గురుస్వామి సిర్సవాడ గ్రామంలో శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. రైతులు, సిబ్బంది ఉన్నారు.

## వరంగల్‌కు తరలిన నాయకులు

కొల్లాపూర్: ఎస్సీ వర్గీకరణను ఉపకులాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ బచ్చలకూర లక్ష్మణ్ కోరారు. పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ శనివారం వరంగల్‌కు రానున్న నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు కొల్లాపూర్ నుంచి మాదిగలు పెద్దసంఖ్యలో తరలివెళ్తున్నట్లు వారు వెల్లడించారు. నాయకులు ఏదుల రాముడు, బుషపోగుల కురుమయ్య, ఆటో రాముడు, సాయికుమార్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



చారకొండ: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ అన్నారు. మండలంలోని చంద్రాయన్‌పల్లిలో శుక్రవారం నర్సరీని ఆయన పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీపని తదితరులు ఉన్నారు.

## మల్లు రవి ఎన్నికపై హర్షం

మన్ననూర్: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవిని నియమించడంపై ఉమ్మడి అమ్రాబాద్ మండల కాంగ్రెస్ శ్రేణులు హరినారాయణ, రేణయ్య, ఎంఏ రహీం, రామాంజనేయులు మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు



తాడూరులో పరిసరాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ స్వరాజ్యలక్ష్మి

తాడూరు: సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని డీఎంహెచ్‌ఓ కేవీ స్వరాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం డ్రైడేలో భాగంగా మండల కేంద్రంలోని బాలికల వసతి గృహంతో పాటు పరిసరాలను పరిశీలించారు. మండల కేంద్రంలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న డ్రైడేను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతిఒక్కరు స్వచ్ఛందంగా డ్రైడే పాటించాలని కోరారు. అనతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. దోమకాటుతో డెంగ్యు, చికన్‌గున్యా, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తిస్తాయన్నారు. ఇంటి ఆవరణంలో పనికి రాని వస్తువులు లేకుండా చూడాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దన్నారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా టీకా అధికారి రవికుమార్, వైద్యాధికారి సంతోష్, బంగారయ్య, రాజేశ్వరి, అశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం



అచ్చంపేట పట్టణంలో పీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ శ్రేణులు, రైతులు

అచ్చంపేట రూరల్/మన్ననూరు/బల్మూరు: రైతులకు వివిధ పంటల కొనుగోళ్లకు కేంద్రం మద్దతు ధర పెంచడం హర్షిస్తూ శుక్రవారం అంబేడ్కర్ చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ శ్రేణులు పాలాభిషేకం చేశారు.అచ్చంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు జి. శ్రీనివాసులు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాలాజీ, రేణయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రయ్య, నాయకులు రవీందర్, అంతటి వెంకటేష్, గోలి రేణయ్య, రాజు, శివచంద్ర, చందులాల్, అమర్, రైతులు పాల్గొన్నారు.

■ మన్ననూరులోని స్వామి వివేకానంద విగ్రహం ఎదుట బీజేపీ జిల్లా కార్యదర్శి విస్లావత్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, నాయకులు గోలి రాజు, చంద్రయ్య గౌడ్, శంకర్‌గౌడ్, వెంకటేష్, మహేష్, అజయ్, నాగరాజు, పరమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

■ బీజేపీతోనే రైతుల సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బాలస్వామి అన్నారు. అన్నదాతలకు మద్దతు ధర కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బల్మూరు మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పెద్దయ్య, సైదులు, చందు, ప్రకాష్, అనీల్, లక్ష్మణ్, రాజు, భరత్, బాలకృష్ణ, సురేష్, విజయ్ చంద్ర, రమాచారి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించొద్దు



చారకొండలో విత్తనాలను పరిశీలిస్తున్న ఏఓ తనూజ్‌రాజ్, ఎస్‌ఐ

తిమ్మాజిపేట: విత్తనాలు, ఎరువుల దుకాణాల డీలర్లు నిబంధనలు ఉల్లంఘించొద్దని ఏఓ కమల్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి, ఏఈఓలతో కలిసి ఆయన ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. డీలర్లు, సిబ్బంది ఉన్నారు.

**ఏఓ తనిఖీ**

చారకొండ: ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలను, ఎరువులను విక్రయించాలని ఏఓ తనూజరాజ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఫర్టిలైజర్ దుకాణాలను ఎస్‌ఐ శంషోద్దీన్‌తో కలిసి తనిఖీ చేశారు.

## ఉచితంగా ఇసుక సరఫరా చేస్తాం



తిమ్మాజిపేట: గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తోందని డీఈఓ, మండల ప్రత్యేకాధికారి రమేషకుమార్ తెలిపారు. మండలంలోని ఎదిరేపల్లిలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన వివరాలు సేకరించారు. ఇళ్లు మంజూరైనప్పటికి కొందరు ఎందుకు ఇళ్ల నిర్మాణం చేపట్ట లేదని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ లక్ష్మీదేవి ఉన్నారు.

## గర్భిణులకు మెడికల్ కిట్ల పంపిణీ

వెల్దండ: మండలంలోని బొల్లంపల్లి, ఉబ్బలగట్టు తండాలో శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉంటే పిల్లలు వ్యాధినిరోధకశక్తి కలిగి ఉంటారన్నారు. ఉప్పల వారి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాజ్యనాయక్, తిరుమల్‌రావు, ఆశాకార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

## అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



మన్ననూర్: సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి, ఐఏఎస్ అధికారిణి అలుగు వర్షిణిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అమ్రాబాద్ మండల మాల మహనాడు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో కల్ముల నాసరయ్య, రాంకోటి, బాలకిష్టయ్య మాట్లాడారు. నిబంధనలకు వ్యతిరేకంగా స్వంత నిర్ణయాలు తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కల్ముల నాసరయ్య, రాంకోటి, బాలకిష్టయ్య, మల్లికార్జున్, ఎల్లస్వామి, చంద్రశేఖర్, మనోహర్, కాశీపాండియన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

ఉప్పునుంతల: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2న సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తహసీల్దార్ ప్రమీల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# 4 నుంచి రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు



కరపత్రాలను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కందనూలు: మండలంలోని శ్రీపురంలో పురాతన రంగనాయకస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 4 నుంచి 7 వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆలయ ధర్మకర్త రంగాచార్యులు మాట్లాడుతూ స్వామి వారి బ్రహ్మోత్సావాలలో భాగంగా 4న అభిషేకం, తిరుమంజనం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యావచనం, రక్షాబంధనం, అంకురార్పణ, 5న అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, భేరిపూజ, 6న గోదా రంగనాయకస్వామి కల్యాణం, 7న మహాపూర్ణాహుతి, చక్రస్నానం, ద్వాదశరాధన, తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి, వినోదాచార్యులు, గంధం ప్రసాద్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

తిమ్మాజిపేట: భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రామకృష్ణయ్య తెలిపారు. వచ్చే నెల 3 నుంచి మండలంలోని ఆయా గ్రామాలలో తేదీల వారిగా సదస్సులు నిర్వహిస్తామన్నారు. సమస్యలను దరఖాస్తు చేసుకుంటే విచారణ చేసి పరిష్కరిస్తామన్నారు. జూన్ 3న ఎదిరేపల్లి, అప్పాజిపల్లి, 4న ఇప్పలపల్లి, గుమ్మకొండ, 5న మరికల్, కోడుపర్తి, 6న పుల్లగిరి, బావాజిపల్లి, 9న తిమ్మాజిపేట, పోతిరెడ్డిపల్లి, 10న నేరళ్లపల్లి, అల్లంపల్లి, 11న బుద్దసముద్రం, చేగుంట, 12న ఆవంచ, గొరిట, 13న మారేపల్లి, బాజీపూర్‌లలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. మొదటి టీమ్‌కు తహసీల్దార్ టీమ్ లీడర్‌గా, 2వ టీమ్‌కు డీటీ జ్యోతి టీమ్ లీడర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



తెలకపల్లి: మండలంలోని ఆలేరు ఉన్నత పాఠశాలలోని 6వ తరగతికి చెందిన మహాలక్ష్మి, 12 ఎస్ విభాగంలో 600 మీటర్ల పరుగుపందెం, జి మమత 300 మీటర్ల పరుగు పందెం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల హెచ్‌ఎం నరహరి, ఉపాధ్యాయులు శుక్రవారం తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. జూన్ 1న హైదరాబాద్‌లో జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని వివరించారు. ఎంపికైన విద్యార్థులను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు.

## కవి రఘురాములు గౌడ్‌కు ఘన సన్మానం

కల్వకుర్తిరూరల్: కల్వకుర్తి గ్రామానికి చెందిన కవి రఘురాములు గౌడ్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. సురవరం ప్రతాపరెడ్డి 129వ జయంతి వేడుకల సందర్భంగా రఘురాములుగౌడ్ రాసిన పలు కవితలను చదివి వినిపించారు. నిర్వాహకులు గుత్తా సుఖేందర్‌రెడ్డి శాలువతో సత్కరించి మెమెంటో అందించారు.

## ఘనంగా గంధోత్సవం



కొల్లాపూర్: పట్టణం సమీపంలోని సోఫీ చమన్ దర్గా గంధోత్సవం శుక్రవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆఫీసాహెబ్ ఆరీఫ్ షుత్తారీ ఇంటి నుంచి గంధోత్సవం ఊరేగింపుగా బయలుదేరింది. దర్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి హైదరాబాద్‌కు చెందిన కళాకారులు ఖవ్వాలి ప్రదర్శనలు ప్రదర్శించారు.

## బీఎస్పీ నాయకులపై అక్రమ కేసులు తగదు



నాగర్‌కర్నూల్ రూరల్: బీఎస్పీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పృథ్వీరాజ్ అన్నారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక దేవకి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు కల్యాణ్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ కొత్తపల్లి రవికుమార్, జిల్లా అధ్యక్షుడు బోనాసి రాంచందర్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తిలో జరిగిన ఘటన అధారంగా అక్రమ కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పృథ్వీరాజ్‌పై అక్రమ కేసును ఎత్తేయాలని ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ కోశాధికారి భాస్కర్, తెలకపల్లి మండల అధ్యక్షుడు బాలనాగులు, నాయకులు భాస్కర్, రాంచందర్, నాగరాజు, బాలయ్య, వెంకటేష్, రామకృష్ణ, సాయిబాబు తదితరలు పాల్గొన్నారు.

## జంగయ్య కుటుంబానికి పరామర్శ

బల్మూర్: మండలంలోని గోదల్ గ్రామానికి చెందిన డీసీసీ ప్రధాన కార్యదర్శి జంగయ్య వారం రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం రెడ్డి సేవా సమితి నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రెడ్డి సేవా సమితి మండల అధ్యక్షుడు రుక్మారెడ్డి మాట్లాడుతూ జంగయ్య మృతి తీరని లోటన్నారు. నాయకులు ప్రతాప్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

కోడేరు: మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన మల్లెపల్లి వెంకట్‌రెడ్డి శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్మోహన్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్, రఘువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మన్ననూర్/లింగాల: మహబూబ్‌నగర్ రీజియన్ పరిధిలోని గిరిజన సంక్షేమ మినీ గురుకుల పాఠశాలల్లో (సీబీఎస్‌ఈ సిలబస్) మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి సుధాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విధ్యార్థులు ఏ మండలం వారు ఆ మండలంలోని పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. గిరిజన విద్యార్థులు మాత్రమే అర్హులని, ఎంపికైన విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కూడా ప్రభుత్వమే కల్పిస్తుందని తెలిపారు. మినీ గురుకులాలు జడ్చర్ల, గండీడ్, బిజినేపల్లి, లింగాల, అమ్రాబాద్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ జూన్ 6వ తేదీ వరకు ఉందని తెలిపారు. మరింత సమాచారం కోసం ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ జడ్చర్ల 9491030260, గండీడ్ 9494884630, బిజినేపల్లి 6304353881, లింగాల 9014987924, అమ్రాబాద్ 7732082256 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఘనంగా బొడ్రాయి పండుగ



పూజలో పాల్గొన్న గ్రామస్తులు

కొల్లాపూర్ రూరల్: మండలంలోని చౌటబెట్లలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నాభిశిల (బొడ్రాయి) పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవగ్రహాల పునర్‌ప్రతిష్ఠలో భాగంగా గ్రామంలో మూడు రోజుల పాటు గణపతి పూజలు, పుణ్యవాచనాలు, పాత కాల పూజలు కొనసాగాయి. శుక్రవారం బొడ్రాయి పండుగ సందర్భంగా నాభిశిలకు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, జూపల్లి అరుణ్‌కుమార్ హాజరయ్యారు. మాజీ కౌన్సిలర్ సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాజశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందన



కొల్లాపూర్: ఇటీవల జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కాంగ్రెస్ యువ నాయకుడు జూపల్లి అరుణ్ అభినందించారు. రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో విద్యార్థులకు సన్మానించారు. కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, తైక్వాండో కోచ్ భాస్కర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## యథేచ్ఛగా కలప అక్రమ రవాణా

మన్ననూర్: అమ్రాబాద్ పులుల రక్షిత అభయారణ్యం పరిసర ప్రాంతాల నుంచి అటవీ సమీప గ్రామాల వారు యథేచ్ఛగా అక్రమ కలప రవాణ చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేరని ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు అమ్రాబాద్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన కొందరు అదే వృత్తిగా అటవీ ప్రాంతంలోని విలువైన టేకు, మద్ది కలపను తరుచుగా అక్రమ రవాణా చేస్తున్నారు. అదేవిధంగా వన్యప్రాణుల వేట కూడా ఆగడంలేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. అడవిపందులు, కణితి, జింకలు, మనుబోతుల కోసం విద్యుత్ కంచే ఏర్పాటు చేసి వేటాడుతున్నట్లు తెలుస్తుంది. అటవీశాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వీడి అడవులను కాపాడాలని కోరుతున్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోడేరు: మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అనుమతి లేకుండా అక్రమంగా శుక్రవారం ఇసుక తరలిస్తుండగా తహసీల్దార్ విజయ్‌కుమార్ పట్టుకొని స్థానిక పోలీసుస్టేషన్‌కు తరలించారు. జరిమానా విధించి కేసు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జూనియర్ అసిస్టెంట్ సురేందర్ ఉన్నారు.

## కారు, బైక్ ఢీ: ఏడుగురికి గాయాలు

వెల్దండ: మండలంలోని కొట్రగేట్ సమీపంలో ఏవీఆర్ హోటల్ సమీపంలో హైదరాబాదు–శ్రీశైలం జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి కారు, బైక్ ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఏడుగురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. అచ్చంపేటకు చెందిన దేవాన్ష్, మహేశ్వరి, అదే విధంగా 8 నెలల చిన్నారితో హైదరాబాదు నుంచి అచ్చంపేటకు కారులో వెళ్తున్నారు. వనపర్తి జిల్లా పద్దగడకు చెందిన చంద్రశేఖర్, రిషిక, మానస, నాగరాజులు ద్విచక్రవాహనంపై హైదరాబాదు వెళ్తున్నారు. మార్గమధ్యలో కొట్రగేట్ సమీపంలోని ఏవీఆర్ హోటల్ సమీపంలో కారు, స్కూటీ ఢీకొన్నాయి. స్వల్ప గాయాలతో బయటపడ్డారు, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కోడేరు: మండలంలోని నర్సాయిపల్ల గ్రామానికి చెందిన భువనేశ్వరికి రూ.60 వేలు, శ్రీనివాస్‌గౌడ్‌కు రూ.20 వేలు సీఎంఆర్‌ఎఫ్ నుంచి నిధులు మంజూరయ్యాయి. శుక్రవారం మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండల్‌రావు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. ఆంజనేయులు, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



తెలకపల్లి: మండల కేంద్రంతో పాటు రాకొండ గ్రామాల్లో అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల ప్రత్యేక అధికారి రాంలాల్, ఎంపీడీఓ శ్రీనివాసులు మంజూరైన ఇళ్ల లబ్ధిదారులను తనిఖీ చేశారు. ఎంపీడీఓ కార్యాలయ అధికారి వెంకటేష్, ఈఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలు సీజ్



తిమ్మాజిపేట: మండలంలోని ఆవంచలో శుక్రవారం నకిలీ పత్తి విత్తనాలను వ్యవసాయ, పోలీసు అధికారులు పట్టుకున్నారు. నకిలీ విత్తనాలను కొనుగోలు చేసిన వెంకటయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఏఓ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వెంకటయ్య ఇతరుల నుంచి ఎలాంటి ప్యాకింగ్ లేకుండా లూజ్ విత్తనాలను తెచ్చుకున్నాడనే సమాచారం అందుకున్న మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్, ఏఈఓ సాయిరాం, పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది కలిసి వెళ్లి గ్రామానికి వెళ్లి నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. 10 కిలోల పత్తి విత్తనాలను సీజ్ చేశారు.

## ఎక్సైజ్ శాఖకు అదనపు ఆదాయం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో శుక్రవారం దాడులలో పట్టుబడ్డ 27 వాహనాలను వేలం వేశారు. ఎక్సైజ్ శాఖ రూ.230500ల ఆదాయం వస్తుందని అంచనా వేయగా రూ.360495 ల ఆదాయం లభించిందని నాగర్‌కర్నూల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సుధార్‌గౌడ్ తెలిపారు. 56శాతం అదనపు ఆదాయం శాఖకు సమకూరిందన్నారు. వేలంలో సీఐ వెంకట్‌రెడ్డి, ఎస్‌ఐ వివేక్, సిబ్బంది పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి



ఉప్పునుంతలలో అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికల్, ముకురాల, పంజుగుల తదితర గ్రామాల్లో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఎల్లికల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం ప్రసన్న హాజరై విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. కార్యక్రమంలో అజయ్‌కుమార్, మల్లేష్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటి ప్రచారం**

తాడూరు: మండల కేంద్రంలో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపించి డబ్బులను వృథా చేసుకోవద్దని కోరారు.

ఉప్పునుంతల: ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతోందని ఎంఈఓ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో గ్రామ కూడలిలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలతో నిర్వహించిన సమావేశం (పీటీఎం)లో ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తూ ఉచిత మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, దుస్తులు ఉచితంగా అందించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యతతో కూడిన విద్యాబోధన ఉంటుందన్నారు. హెచ్‌ఎం శ్రీనివాసులు, కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కట్టా అనంతరెడ్డి, రామచంద్రయ్య, ఉపాధ్యాయులు వెంకటేష్, చందన, సంగీత, విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటేష్, పర్వతాలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.